క్లుప్తంగా

14న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

నరసన్నపేట: ఈ నెల 14న మండలంలోని తామరాపల్లిలో బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నామని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విభాగం నియోజకవర్గ కార్యదర్శి మచ్చ గణేష్ మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు హాజరవుతారన్నారు. పార్టీ శ్రేణులు, ఎస్సీ కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యా కానుక కిట్లు భద్రపరిచేందుకు చర్యలు

హిరమండలం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లు భద్రపర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ కె.రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సీఆర్పీలతో సమావేశం నిర్వహించారు. జేవీకే కిట్లు భద్రపరిచేందుకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే జేవీకే కిట్లు రానున్నాయన్నారు. సీఆర్పీలు చంద్రరావు, గోవిందరావు, ధనుంజయరావు, శ్రీదేవి, లక్ష్మి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం

ఆమదాలవలస రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వేసవికాలం దృష్ట్యా ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఎంపీడీఓ ఎం.రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఉన్న తాగునీటి బోర్లు ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే తెలియజేయాలని సూచించారు. తాగునీటి సమస్యను తెలియజేయడానికి మండల కార్యాలయంలో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. 7013743641, 8096505108 నంబర్లకు ఫిర్యాదు చేస్తే 24 గంటల్లోనా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

ఆమదాలవలస: రంజాన్ మాసం సందర్భంగా ఆమదాలవలసలో గల నూరానీ మసీదులో మంగళవారం ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. సాయంత్రం సమయంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. కమిటీ సభ్యులు షేక్ అబ్బు, షేక్ జిలానీ, అబ్దుల్ జలీల్, బొకారి ముగ్బల్, పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.


ప్రకృతి వ్యవసాయంతో నేలకు మేలు



ఉపాధ్యాయుడికి పూల మొక్కలను అందజేస్తున్న విద్యార్థులు

పాతపట్నం: ప్రకృతి వ్యవసాయం సాగు విధానం వల్ల భూమిసారం తగ్గకుండా ఉంటుందని సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ సీనియర్ విద్యార్థులు అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో మంగళవారం ప్రకృతి వ్యవవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో ఎరువులు వాడకం తగ్గించాలన్నారు. పెడ, గత్తం, చెరువు మట్టి వంటివి ఉపయోగించడం వల్ల అధిక దిగుబడితోపాటు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పూలమొక్కలను నాటారు. రైతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేథారేశ్వరరావుకు సత్కారం



కేథారేశ్వరరావును సత్కరిస్తున్న సేవా సమితి సభ్యులు

పాతపట్నం: మండలంలోని పెద్దసీది గ్రామానికి చెందిన అల్లం కేథారేశ్వరరావు (1998 డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థి)ను పాతపట్నం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. పాతపట్నంలోని సత్యసాయి బాబా మందిరంలో దుస్తులు, తదితర వస్తువులు అందజేశారు. సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వై.లింగారాజు, కన్వీనర్ ఎస్.శ్రీనివాసరావు, నిత్య అన్నపూర్ణ సేవా సంఘం అధ్యక్షుడు వై.కృష్ణారావు, సెక్రటరీ పి.చిన్నారావు, పి.రామరాజు పాల్గొన్నారు.

జన నినాదం జగన్

గ్రామాల్లో అందరి నోటా మా నమ్మకం నువ్వే జగన్ అని మాట వినిపిస్తోంది. మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గృహసారథులు, గ్రామ వలంటీర్లతో కలిసి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఇళ్ల యజమానుల అనుమతి మేరకు సీఎం జగన్ స్టిక్కర్లు గోడలకు అతికించారు. గ్రామాల్లో గడప వద్దకే పరిపాలన తీసుకు వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: అల్తి గిరిజన పంచాయతీలోని జన్నొడుగూడలో సీఎం జగనన్నే తమ దైవమంటూ మొక్కుతున్న గిరిజన మహిళ, పక్కన పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: పొందూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



ఆమదాలవలస రూరల్: అక్కులపేటలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మాజీ ఎంపీటీసీ గురుగుబెల్లి ప్రభాకరరావు



హిరమండలం: హిరమండలంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాతపట్నం: పెద్దసరియాపల్లిలో స్టిక్కర్లు అంటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: వడ్డినవలసలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: ధనుకువాడలో ఇంటి గోడపై స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎంపీపీ జ్యోతిలక్ష్మి



బూర్జ: అల్లెనలో స్టిక్కర్లు అతికిస్తునన వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: తెలికిపెంటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: సంతోష్ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: నివగాంలో స్టిక్కర్ అతికిస్తున్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



బూర్జ: పాలవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటినుంచి రాష్ట్రంలో అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పాలవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. లబ్ధిదారులకు కరపత్రాలు అందజేశారు. గ్రామంలో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. రూ.66 లక్షలు జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని, తాగునీటి సమస్య పరిష్కరిస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ జల్లు అంభుజాక్షి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన..

జలుమూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేసి దేశంలోనే పారదర్శక పాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జోనంకి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఎత్తిపోతల పథకం రామచంద్రాపురం, వెంకటాపురం గ్రామాలకే పరిమితం అవుతోందని, జోనంకి పంచాయతీ పరిధి గంగాధరపేట, అబ్బాయిపేట, కె.ఎల్.ఎన్.పేట గ్రామాలకు సాగునీరు అందడంలేదని ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్ జి.వి.రమణి, రైతులు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. మరమ్మతులకు అంచనాలు వేసి ఎత్తిపోతల పథకం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రవికుమార్‌కు ఆదేశించారు. ఎంపీపీ వాన గోపి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు ముసలినాయుడు, రాజప్పల నాయుడు, మండల సలహాదారుడు పైడి వితలరావు, సీనియర్ నాయకులు ఎం.శ్యామలరావు, బుక్కా లక్ష్మణరావు, దామ మన్మధరావు, సర్పంచ్ మెండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జలుమూరు: జోనంకిలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

బడుగుల ఆశాజ్యోతి పూలే



పాతపట్నం: పాతపట్నంలోని కోర్టు కూడలి వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, తదితరులు

ఆమదాలవలస, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో జ్యోతీరావు పూలే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. పూలే గొప్ప సంఘసంస్కర్త అని, బడుగుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా చదువుకోవాలని, తొలుత ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేని చదివించి, మహిళల విద్యాభ్యసనకు పునాది వేశారని ప్రశంసించారు. అలాంటి గొప్ప వ్యక్తుల బాటలో యువత నడిచి, మెరుగైన సమాజానికి కృషి చేయాలని కోరారు. –సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య ప్రాంగణంలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేషన్ చైర్‌పర్సన్‌లు చీపురు రాణి, రాజాపు హైమావతి



ఆమదాలవలస: అరుణోదయ సొసైటీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పిస్తున్న నెహ్రూ యువ కేంద్రం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.ప్రవీణ్



కొత్తూరు: వసపలోని కేజీబీవీలో పూలే చిత్రపటానికి నివాళుర్పిస్తున్న జెడ్పీటీసీ కామక భాగ్యవతి

దరఖాస్తుల ఆహ్వానం

హిరమండలం: మండలంలోని కొండరాగోలు అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీ ఏర్పడిన హెల్పర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొత్తూరు ఐసీడీఎస్ సీడీపీఓ విమలారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే గ్రామానికి చెందిన వివాహితై ఉండాలి, 21 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉండాలి, ఏడో తరగతి ఉత్తీర్ణత పొందిన, ఎస్సీ కులానికి చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తులను నెల 16వ తేదీలోగా ఐసీడీఎస్ కొత్తూరు ప్రాజెక్టు కార్యాలయలంలో అందజేయాలన్నారు.

సారవకోట: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీఓ హెచ్.కె.కామాక్షి తెలిపారు. సారవకోట మండలంలోని గొర్రిబంద ఆయా పోస్టు ఎస్సీకి, గోవర్ధనపురం ఆయా పోస్టు బీసీ-ఈకి, కుమ్మరిగుంట ఆయా పోస్టు బీసీ బికి, తొగిరి ఆయా పోస్టు ఎస్టీకి, బుడ్డయ్యపేట మినీ కార్యకర్త పోస్టు ఎస్సీకి, గోపినాథపురం మినీ కార్యకర్త పోస్టు బీసీ- సికి కేటాయించినట్లు తెలిపారు. మెళియాపుట్టి మండలంలోని చొంపాపురం ఆయా పోస్టు బీసీ-డికి, జాడుపల్లి 1 ఆయా పోస్టు బీసీ-ఈకి, చాపర-2 బీసీ-సి, పాతపట్నం మండలం కొత్తూరు మినీ కార్యకర్త పోస్టు బీసీ-బికి కేటాయించినట్లు చెప్పారు. అర్హులైన వారు ఈ నెల 16లోగా సారవకోట ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆమదాలవలస: ఆమదాలవలస ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఐసీడీఎస్‌పీఓ బాలామణి మంగళవార ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధి కృష్ణాపురం, ఆమదాలవలస మండలం నక్కలపేటలో కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. చింతలబడవంజ, విజయరాంపురం, కవిటి, తురకపేట, లక్ష్మీనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రోస్టర్ పద్ధతిలో నియామకాలు జరుగుతాయన్నారు. ఈ నెల 16 తేదీ సాయంత్రం 5 గంటలు లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కొత్తూరు: కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తూరు, హిరమండం మండలాల పరిధిలో రెండు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సీడీపీఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు మండలం కుద్దిగాం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్ పోస్టు ఎస్సీ కేటగిరికి కేటాయించారు. హిరమండలంలోని కొండరాగోలు అంగన్‌వాడీ కేంద్రంలో గల హెల్పర్ పోస్టు ఎస్సీ కేటగిరికి కేటాయించినట్లు సీడీపీఓ తెలిపారు. ఏడో తరగతి విద్యార్హత ఉండాలన్నారు. ఈ నెల 16 తేదీలోగా సీడీపీఓ కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలన్నారు.

బూర్జ: మండలంలో గల బూర్జ, కాలపర్తి అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాలకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఎస్.గీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బూర్జ-1 అంగన్‌వాడీ ఆయా పోస్టుకు ఎస్సీ, కాలపర్తి అంగన్‌వాడీ ఆయా పోస్టుకు బీసీ-సి కేటగిరి చెందినవారుఈ నెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా పంపించాలన్నారు. ఇంటర్వ్యూలు ఈ నెల 19న ఉంటాయన్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం

పొందూరు: నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని వ్యవసాయశాఖ వీఏఏ పి.ధనలక్ష్మి మంగళవారం తెలిపారు. రాపాక గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కొంచాడ గిరిబాబు చేతులు మీదుగా రైతులకు నవధాన్యాల కిట్లను అందించారు. నవధాన్యాల కిట్‌లో 18 నుంచి 30 రకాల విత్తనాలు ఉంటాయని చెప్పారు. వీటిని ఎకరాకు 18 నుంచి 30 కేజీల చొప్పున ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పంటలు వేసేముందు భూమిలో చల్లుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

సారవకోట: స్వయం శక్తి సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ విశ్వేశ్వరరావు సూచించారు. స్థానిక ఎంఎంఎస్ కార్యాలయంలో వీఓఏలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఉన్న 1329 సంఘాలు ఏ గ్రేడ్‌లో ఉండేలా చూడాలన్నారు. ఏపీఎం గోవిందరాజులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

పాతపట్నం: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్ అన్నారు. మండలంలోని కొనంగి ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. పాతపట్నం ప్రభుత్వ మోడల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.చక్రపతి, బోమ్మిక, లాబర గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మార్కెండేయులు, సూర్యానారాయణ మాట్లాడుతూ విద్యార్థులుయ ఇష్టపడి చదవాలన్నారు. జిల్లా ఆపస్ అధ్యక్షుడు చలపతిరావు, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ భాగ్యవతి పాల్గొన్నారు.

కోవిడ్‌పై అప్రమత్తం

పాతపట్నం: కోవిడ్‌పై వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ వై.సురేంద్రబాబు ఆదేశించారు. స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిలో కోవిడ్-19పై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. కోవిడ్‌కు ప్రత్యేక వార్డు, వైద్య సేవలపై వైద్యులకు, సిబ్బందికి సూపరింటెండెంట్ అవగాహన కల్పించారు. మాస్కులను తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. వైద్యులు అనిత, సునీత, సందీప్, బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న వైద్య సిబ్బంది

టీడీపీ హయాంలోనే అవకతవకలు

మెళియాపుట్టి: కొసమాల పీఏసీఎస్‌లో అవకతవకలు జరిగాయని సోమవారం పలు పత్రికల్లో వార్తలు ప్రచురితమైన వార్తల నేపథ్యంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు స్పందించారు. ఈ మేరకు మంగళవారం కొసమాలలో విలేకరులతో మాట్లాడారు. 2008 నుంచి 2012 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పీఏసీఎస్ అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన మడపాల సీతారాం, పాలకవర్గం పావలా వడ్డీ రుణాల మంజూరులో అవకతవకలకు పాల్పడ్డారన్నారు. దీనిని ప్రస్తుతం జరిగినట్లుగా పలు పత్రికల్లో (సాక్షి కాదు) కథనాలు రాయడం బాధాకరమన్నారు. అప్పటి పీఏసీఎస్ అధ్యక్షుడు సీతారాంపై పలువురు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటిలో కొంతమంది తెలుగుదేశం పెద్దల అండతో అతనిపై చర్యలు తీసుకోలేదన్నారు. పీఏసీఎస్‌కు ఇటీవల ఆడిట్ అధికారులు వచ్చి రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అవకతవకలకు చోటులేదన్నారు.



మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు

వేతనదారులందరికీ ఉపాధి కల్పించాలి



ఉపాధి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డున్న అన్ని కుటుంబాలకు ఉపాధి పనులు కల్పించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. యంబరాం వద్ద ఉపాధి పథకం సిబ్బందితో పనులకు సంబంధించి చర్చించారు. వేసవిలో వ్యవసాయం పనుల్లేక వేతనదారులు ఇంటి వద్దనే ఉంటారని, అందరికీ పని కల్పించాలన్నారు. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పాతపట్నం నియోజకవర్గంలోని మండలాల వారీగా జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉపయోగపడేలా సాగునీటి కాలువుల్లో పూడికలు తొలగించాలని, సాగునీటి చెరువు గట్లు బలపర్చి పిచ్చి మొక్కలు లేకుండా చేయాలని అన్నారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, హిరమండలం క్లస్టర్ ఏపీడీ పంచాది రాధ, ఎల్.ఎన్.పేట ఏపీఓ వి శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్

సారవకోట: మండలంలోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ విశ్వేశ్వరరావు మంగళవారం తెలిపారు. సారవకోట పంచాయతీ క్లస్టర్ 12ను ఎస్సీ మహిళ, లక్ష్మీపురం క్లస్టర్ 7ను బీసీ జనరల్, రామకృష్ణాపురం క్లస్టర్ 5ను బీసీ జనరల్, కిడిమి పంచాయతీ క్లస్టర్ 2ను బీసీ జనరల్, కుమ్మరిగుంట పంచాయతీ క్లస్టర్ 3ను బీసీ జనరల్, క్లస్టర్ 4ను ఎస్సీ జనరల్‌కు కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులు ఈ నెల 13లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.